అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

విద్యుత్‌భారాలు తగ్గించాల్సిందే..

◆ వామపక్షాల డిమాండ్ ◆ భారాలు మోపడం సరికాదు ◆ పవర్ ఆఫీసు ఎదుట ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలను తగ్గించాల్సిందేనని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా బుధవారం నాడు అనంతపురం నగరంలోని పవర్ ఆఫీసు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి, ఎస్‌యుసిఐ పార్టీల సంయుక్తం ఆధ్వర్యంలో ఈ నిరసన కొనసాగింది. కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ సర్‌ఛార్జీలు, సర్దుబాట్లు తదితర పేర్లతో ఇప్పటికే రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం రూ.4500 కోట్లు భారం మోపిందని చెప్పారు. రాబోయే రోజుల్లో మరో రూ.500 కోట్లు భారం వేసేందుకు సిద్ధపడిందని వివరించారు. ఎన్నికలకు ముందు ఎటువంటి భారాలు వేయబోనని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీనిచ్చారని గుర్తుచేశారు. ఆచరణలో మాత్రం భారాలపై భారాలు మోపుతూనే ఉన్నారన్నారు. మరోవైపు విద్యుత్ సంస్కరణలను చాపకింద నీరులా ప్రవేశపెడుతున్నారన్నారు. పంపిణీ వ్యవస్థలన్నింటినీ ప్రయివేటుకు అప్పగించేందుకు సిద్ధపడ్డారని విమర్శించారు. ఆదానీకి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ చర్యలను ఉపసంహరించుకుని ప్రజలపై భారాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చిన్నపాటి నిరసన అంటూనే భయపడిపోతోందన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్షాలు నిరసన అనే సరికి ఇళ్ల వద్దకు పోలీసులను పంపిందన్నారు. పోలీసులతో ప్రజా ఉద్యమాలను అణచివేయాలేరని హెచ్చరించారు. విద్యుత్ భారాలు మోపే చర్యలను మానుకోవాలని హితవు పలికారు. లేకపోతే మరో ప్రజా ఉద్యమాన్ని ఈప్రభుత్వం ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు. సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుల పెద్దన్న మాట్లాడుతూ ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని మొత్తాన్ని ఆదానీకి అప్పగించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ చర్యలు చేపడుతున్నాయన్నారు. ఇది జరిగితే ప్రజలపై మరిన్ని భారాలు తప్పవని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యుత్ రంగం ప్రయివేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెక్రసి రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల విషయంలో గతంలోనే ప్రభుత్వాలు ప్రజాగ్రహాన్ని చవిచూసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. ఉచిత విద్యుత్‌ను తీసుకొచ్చిన వైఎస్.రాజశేఖర్‌రడ్డి తనయుడు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమాన్ని చేపడుతుండం అత్యంత దుర్మార్గం అన్నారు. ఈ పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం పాడే దిశగా చర్యలుంటున్నాయన్నారు. సర్‌ఛార్జీ, సర్దుబాట్లు ఛార్జీల పేరుతో ఇప్పటికే మోయలేని భారాలను ఈ ప్రభుత్వం వేస్తోందన్నారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుసిఐ జిల్లా నాయకులు తబ్రేజ్, సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పవర్‌ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-కణేకల్లు

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను ఎలాంటి ఆలస్యం చేయకుండా వాటి పరిష్కారానికి అన్ని చర్యలూ తీసుకోవాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కనేకల్లు మండల కేంద్రంలోని కెసిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నాడు జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో నిశాంత్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, మెప్మా పీడీ వేణుగోపాల్ రెడ్డి, డిఎల్‌డిఒ శంకర్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. అర్జీలను నిత్యం పరిశీలన చేసి పరిష్కరించే బాధ్యతపై అధికారులపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఒ ప్రశాంత్ కుమార్, పిఆర్ ఎస్ఒ భాగ్యరాజ్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవితో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కనేకల్లు చెరువు పరిశీలన

కనేకల్లు మండల కేంద్రం వద్దనున్న శ్రీ చిక్కన్నేశ్వర వడియార్ చెరువుని కలెక్టర్ ఎం.గౌతమి పరిశీలించారు. కళ్యాణదుర్గం ఆర్డీవో నిశాంత్ రెడ్డితో కలిసి చెరువును పరిశీలించారు. చెరువుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. టిబిపి హెచ్‌ఎల్సీ సిస్టం డయాగ్రామ్‌నూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎల్సీ ఈఈ రమణారెడ్డి, డిఈ మద్దిలేటి, జేఈ అల్తాఫ్, తహశీల్దార్ రజాక్ వలి, పాల్గొన్నారు.

హెచ్‌ఎల్సీ కాలువ పరిశీలన

బొమ్మనహల్ : మండలంలోని తుంగభద్ర ప్రధాన కాలువపై శిధిలావస్థలో ఉన్న కల్వర్టును కలెక్టర్ గౌతమి బుధవారం పరిశీలించారు. దర్గావన్నూరు సమీపంలో గల కల్వర్టును పరిశీలించి దానికి సంబంధించిన నివేదిక తయారు చేయాలని హెచ్‌ఎల్‌సి సిబ్బందిని ఆదేశించారు. అనంతరం బొమ్మనహల్ మండలంలోని శ్రీధరగట్ట సచివాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ ఎంపీడీవో షకీలా బేగం పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ అవినీతిపై విచారణకు ఆదేశం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నీలకంఠాపురం వాటర్ సప్లయ్ స్కీమ్ మడకశిర డివిజన్లో ఎల్‌కె.నాయుడు 120 మంది కార్మికులకు ఇస్తున్న వేతనాల్లో రూ.2,500 కోతవిధిస్తూ, 130 మంది బినామీ కార్మికుల పేర్లతో కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన విషయంపై అధికారులు విచారణకు ఆదేశించారు. ఈ అవినీతిపై విచారణ జరిపించాలని గత కొన్ని రోజులుగా సిఐటియు అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేస్తోంది. దీనిపై స్పందించిన జెడ్పీ సిఇఒ ఆన్‌సెట్ సిఇఒ కేశవనాయుడును ఇందుకు సంబంధించి విచారణ అధికారిగా నియమించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు మాట్లాడుతూ కాంట్రాక్టర్‌పై అవినీతిపై విచారణకు ఆదేశాలు ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. విచారణను నిష్పక్షపాతంగా జరిపి అవినీతిని నిగ్గుతేల్చాలన్నారు. విచారణ ఏతేదీల్లో, ఏ ప్రాంతాల్లో జరుపుతారన్న విషయాన్ని కార్మికులకు ముందుగానే తెలియజేయాలన్నారు. ఆయా డివిజన్లలో కార్మికులందరినీ రప్పించి అందరి సమక్షంలో విచారణ జరిపించాలన్నారు. కాంట్రాక్టర్లు కార్మికులను భయపెట్టే అవకాశాలున్నాయని, ఇలాంటివి జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ జిల్లా కార్యదర్శులు వై.వెంకటనారాయణ, మన్నీల రామాంజనేయులు పాల్గొన్నారు.

విచారణను పారదర్శకంగా జరపాలని కోరుతూ ఆన్‌సెట్ సిఇఒకు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

కెజిబివిలో నాణ్యమైన భోజనం అందించాలి

ఆత్మకూరు : మెనూ ప్రకారమే పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిపి సుబ్బర హేమలత కెజిబివి సిబ్బందికి సూచించారు. ఆమె బుధవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ(కెజిబివి)ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు అభ్యసించడానికి ఎలాంటి కష్టాలు లేకుండా చేశారన్నారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సచివాలయ కన్వీనర్లు టైలర్ వెంకటేష్, వెంకటరామిరెడ్డి, వన్నూరప్ప పాల్గొన్నారు.

జిల్లా వాసికి ఎన్ఎస్ఎస్ జాతీయ పురస్కారం

అనంతపురం కలెక్టరేట్ : బ్రహ్మసముద్రం మండల పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన కె.నీలకంతప్ప, కె.అనసూయమ్మ దంప తుల కుమారుడు కె.జయమారుతి ఎన్ఎస్ఎస్ జాతీయ పురస్కారానికి ఎంపికైనట్టు బుధవారం ఓ ప్రకటనలో తెలిపాడు. దేశవ్యాప్తంగా 30మందిని ఎంపిక చేయగా జయమారుతి ప్రథమ స్థానంలో నిలిచాడు. నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ, ఎస్కేయూలో ఎం.ఎ సోషియాలజీ పూర్తి చేసినట్లు తెలిపాడు. 2017లో ఆర్ట్స్ కళాశాల లో చేరిన తరువాత రాష్ట్రపతి అవార్డు గ్రహీత భరత్ స్ఫూర్తితో ఎన్ఎస్ఎస్‌లో చేరినట్లు తెలిపాడు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎసిఆర్ దివాకర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య డి.మురళీధర్ రావు, సుంకర రమేష్ ప్రోత్సాహంతో ఆర్ట్స్ కళాశాల, ఎస్కేయూలో 2017 నుంచి 2022 వరకూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ నెల 29వ తేదీ ఢిల్లీలోని రాష్ట్రపతి దర్బార్ హాలులో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నుంచి ఎన్ఎస్ఎస్‌జాతీయ అవార్డు అందుకోనున్నట్లు తెలిపాడు.

ప్రశాంతంగా జెఎన్‌టియు బోధనేతర సంఘం ఎన్నికలు

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల బోధనేతర సంఘం ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల అధికారి, వైస్ ప్రిన్సిపల్ ఇ.అరుణక్రాంతి, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్‌వి సత్యనారాయణ తెలిపారు. వారు మాట్లాడుతూ నూతన అధ్యక్షులుగా పి.జయకృష్ణ గెలుపొందగా ఉపాధ్యక్షు లుగా వి.రాజేష్‌బాబు, కార్య దర్శిగా జి.పుష్పలత, జాయింట్ సెక్రటరీగా ఎం.ఓబిలేసు, కరస్పాండెంట్‌గా ఎస్.లక్ష్మన్న, ట్రెజరర్‌గా బిఎండి అన్సర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికల్లో నాన్ టీచింగ్ సిబ్బంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. సహాయ ఎన్నికల అధికారిగా డాక్టర్ బి.దిలీప్‌కుమార్, పరిశీలకులుగా ఆచార్య హెచ్.సుదర్శనరావు, ఆచార్య పి.చెన్నారెడ్డి, కౌంటింగ్ ఆఫీసర్లుగా డాక్టర్ ఎం.రామశేఖర్ రెడ్డి, అజిత, డాక్టర్ ఎపి శివకుమార్, డాక్టర్ కె.కళ్యాణిరాధ, డాక్టర్ జి.మమత పాల్గొన్నారు.

అధ్యక్షుడు పి.జయకష్ణ, కార్యదర్శి జి.పుష్పలత

విద్యార్థులకు సమాజహితం అవసరం

అనంతపురం : విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సమాజ సేవా భావాన్ని అలవర్చుకోవాలని జాతీయ సేవాసమితి ఆంధ్ర, తెలంగాణ రీజనల్ హెడ్ ఎం.రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం నాడు అనంతపురం జెఎన్‌టియులో ప్రీ రిపబ్లిక్ పేరేడే క్యాంపు యూనివర్సిటీ స్థాయి ఎంపికను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ అఫ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారి ఎం.రామకృష్ణ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీ రిపబ్లిక్ డే పేరేడ్ ఎంపికలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల నుంచి సుమారు 150 మందికి పైగా వాలంటీర్లు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులకు దేశ రాజధాని ఢిల్లీ 2024 జనవరి ఒకటి నుంచి 31 వరకు ప్రీ ఆర్‌డి క్యాంపులో పాల్గొనే అవకాశం కల్పిస్తారన్నారు. అక్కడ ఎంపికైన విద్యార్థులు జనవరి 26వ తేదీన జరిగే ఢిల్లీ రిపబ్లిక్ పెరేడ్ డే క్యాంపునకు ఎంపిక చేస్తారని తెలిపారు. జెఎన్‌టియు పరిధిలో ఇద్దరు బాలికలను ఎంపిక చేశారు. ఈ విద్యార్థులను యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.రంగ జనార్ధన, రెక్టార్ ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ వి. సుమలత, ప్రిన్సిపాల్ యస్‌వి.సత్యనారాయణ, జాతీయ సేవాసమితి కోఆర్డినేటర్ ఎస్.శారద అభినందించారు.

లీడ్‌బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌలురైతుసంఘం నాయకులు

కౌలు రైతులకు రుణాలివ్వండి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కౌలు రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు లీడ్ బ్యాంకు మేనేజర్‌ను బుధవారం కలిసి వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో 5600 మందికి సిసిఆర్‌సి కార్డులు ఇచ్చారన్నారు. వీరందరికీ ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. జిల్లాలో ఏ ఒక్క బ్యాంకు పరిధిలోనూ ఒక్క కౌలు రైతుకు కూడా బ్యాంకు రుణం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. దీనిపై స్పందించి కౌలు రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, రామాంజనేయులు, పుష్పరాజు, నాగేంద్ర, గోపాల్, గురురాజు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని నగర డీఎస్పీ ప్రసాదరెడ్డి, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్‌లు కోరారు. వాహనదారులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నగరంలోని ప్రధాన ప్రాంతాలైన సాయినగర్, కమలానగర్, ఓల్డ్ టౌన్, గాంధీ బజార్, తిలక్ రోడ్డు, రామచంద్రనగర్, సుభాష్ రోడ్డు, అరవిందనగర్, అశోక్ నగర్, కోర్టు రోడ్డు, గుల్జార్ పేట తదితర ప్రధాన రోడ్లలో ఒకవైపు మాత్రమే వాహనాలను పార్క్ చేయాలన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసు సిబ్బంది పని చేయాలని ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్ ఆదేశించారు. ఉరవకొండ అర్బన్, సర్కిల్ పోలీసు స్టేషన్‌లను బుధవారం తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్లలోని లాకప్, ఉమెన్ హెల్ప్ డెస్క్ , రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఉరవకొండ పట్టణం, మండల పరిధిలోని గ్రామాలు, సర్కిల్ పరిధిలోని పోలీసు స్టేషన్లలో శాంతిభద్రతల గురించి చర్చించారు. సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కీలక కేసులను సమీక్షించారు.. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను వెంటనే డిస్పోజల్ చేయాలన్నారు. అత్యంత ప్రాధాన్యత కింద పోలీసు స్టేషన్లోని రిసెప్షన్, టాయిలెట్లను సౌకర్యవంతంగా నిర్మించాలని ఆదేశించారు. దిశ యాప్ రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. సైబర్ క్రైం, డయల్ – 100, సీసీ కెమేరాల ప్రాముఖ్యతలపై అవగాహన చేయాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోలుకున్న పాల్తూరు కానిస్టేబుల్ చంద్రమోహన్‌ను ఎస్పీ పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఎస్పీ వెంట సిఐలు హరినాథ్, శేఖర్, ఎస్ఐ వెంకటస్వామి ఉన్నారు.

వెల్లుట్లలో పశువైద్యాధికారుల పర్యటన

ప్రజాశక్తి కథనానికి స్పందన

పుట్లూరు : మండల పరిధిలోని వెల్లుట్ల గ్రామంలో పాడిఆవుల మృతిపై 'వింత రోగాలతో పశువులు మృతి' అన్న శీర్షికన ప్రజాశక్తిలో బుధవారం నాడు కథనం ప్రచురితం అయ్యింది. దీనిపై జిల్లా పశువైద్యాధికారులు స్పందించారు. బుధవారం ఉదయం జిల్లా పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ రామచంద్ర, తాడపత్రి డాక్టర్ రమేష్ రెడ్డి, పుట్లూరు డాక్టర్ నాగ సువర్ణ, పశు వైద్య సిబ్బంది వెల్లుట్ల గ్రామాన్ని సందర్శించారు. పాడి ఆవులు మృతి చెందిన రైతులతో మాట్లాడారు. ఏ లక్షణాలతో ఆవులు మృతి చెందాయన్న విషయంపై ఆరా తీశారు. గ్రామంలోని అవులను పరిశీలించి వైద్య చికిత్సలు నిర్వహించారు. ఆవుల మృతికి గల కారణాలను పూర్తిగా విశ్లేషించి నియంత్రణ చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

వెల్లుట్ల గ్రామంలో పాడి రైతులతో మాట్లాడుతున్న పశువైద్యాధికారులు

వేలం.. వాయిదాలపర్వం..!

◆ గందరగోళంగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల వేలం ◆ 48వ షాపు మాత్రమే వేలం ఖరారు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టవర్‌క్లాక్ వద్దనున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో మూడు షాపుల వేలం పలుమార్లు నిర్వహించినా వాయిదాలు పడుతూ వస్తోంది. నగరం నడిబొడ్డున ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రధాన వాణిజ్య కూడలి ప్రాంతం. ఇందులో గ్రౌండ్‌ఫ్లోర్‌లోని 36, 48 షాపులుకాగా ఫస్ట్ ఫ్లోర్లో 51వ షాపు ఖాళీగా ఉన్నాయి. గ్రౌండ్‌ఫ్లోర్‌లోని షాపులను అధిక ధర చెల్లించి అవకాశం నిండుగా ఉన్నాయి. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న షాపుల వివరాలు బహిర్గతం కాకుండా రహస్యంగా ఉంచటంలో గత కొన్నేళ్లుగా రెవెన్యూ విభాగంలోని కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. దీనికి తగ్గట్టుగానే గతంలో రెవెన్యూ విభాగంలో పనిచేసిన కొందరు ఉద్యోగులు ఖాళీగా ఉన్న షాపుల వివరాలను బహిర్గతం కాకుండా వాటిని వేలంపాట వరకు రానికుండా కాసులు పంట పండించుకున్నట్లు తెలుస్తోంది. గతంలో షాపులు, గహాల ఆస్తి పన్నుల డిమాండ్ల చెక్కులు బ్యాంకు ఖాతాకు జమ చేయకుండా మురిగిపోయేటట్టు చేసి కొందరు ఉద్యోగులు సస్పెన్షన్లకు గురయ్యారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో డిమాండ్ ఉన్న షాపులు వేలంపాట నిర్వహించే అంశం సమాచారం తెలిపేవారు కూడా కరువయ్యారు. డిమాండ్ ఉన్న షాపులు ప్రత్యేకించి గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపుల వేలం నిర్వహించే అంశంలో గోప్యత పాటిస్తూ కొందరికి అనుకూలంగా వ్యవహరించడానికేనా అన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు పారదర్శక పాలన అందిస్తామన్న హామీ ప్రకటనలకే పరిమితం అవుతుందన్న విమర్శ విన్పిస్తోంది. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపుల వేలంలోనూ కొందరికి లబ్ధి చేకూర్చేందుకే ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బుధవారం నాడు నిర్వహించిన నాలుగో దపా వేలంపాటలో ఒక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని 48వ షాపునకు మాత్రమే వేలం జరిగి వ్యాపారులు దక్కించుకున్నారు. మిగతా 36, 51 షాపులు అలాగే పెండింగ్‌లో ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే మున్సిపల్ కార్పొరేషన్‌లో పరిపాలన ఎంతటి గందర గోళంలో ఉందన్న విషయం తెలుసుకోవచ్చని నగర ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

వీధిలైట్లు వెలగడం లేదు

స్టాడింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

సమస్యలపై స్టాండింగ్ కమిటీలో సభ్యుల నిలదీత

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలోని పలు ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగడం లేదని హైమాక్స్ లైట్ల డ్రైవ్‌లు, బల్బులు కాలిపోయినా పట్టించుకునేవారు లేరంటూ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు కార్పొరేషన్ కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని మేయర్ మహమ్మద్ వసీం అధ్యక్షతన నిర్వహించారు. నగరంలో వీధిలైట్లు వెలగడం లేదని వాటిపై పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకునే వారు లేరంటూ సభ్యులు ఫిర్యాదు చేశారు. గత నాలుగు నెలలుగా నగరంలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. దీనిపై అధికారులు సమాధానమిస్తూ వీధిలైట్ల నిర్వహణ చూసే ఈఎస్ఐ ఢిల్లీ కంపెనీ లీజ్ గడువు ఈ ఏడాది మార్చి 31కి ముగిసిందన్నారు. వారు అమర్చిన ప్యానెల్ బోర్డులు, సెన్సార్లు సరిగా పనిచేయకపోవడంతో వీధి లైట్లు వెలగడం లేదని చెప్పారు. దీనిపై కమిషనర్ భాగ్యలక్ష్మి జోక్యం చేసుకుంటూ ఈఎస్ఐ కంపెనీ వారినే వాటిని మార్చి వేయాలని కోరినట్లు తెలిపారు. ఈ దశలో సభ్యులు మాట్లాడుతూ నగరం నడిబొడ్డున ఉన్న కమలానగర్ ప్రధాన వీధుల్లోనే అంధకారం ఉంటే ఎలా అన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించాలని తెలిపారు. అదనపు రేట్లకు టెండర్లు ప్రతిపాదించడం ఏమిటి అని ప్రశ్నించారు. తక్కువ ధరలకు టెండర్లు ఆమోదిస్తే మున్సిపల్ కార్పొరేషన్‌కు రాబడి ఉంటుందని సభ్యులు సూచించారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులోనూ జాప్యం జరుగుతోందన్నారు. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ తాగునీటి ప్రధాన పైప్‌లైన్ లీకేజీల కారణంగా ఇటీవల పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో సమస్యలు తలెత్తాయన్నారు. ఈ సమస్యలపై అధికారులు స్పందించాలని సూచించారు.

పర్యాటక ప్రాంతాల గురించి తెలియజేద్దాం

జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజాశక్తి-కార్పొరేషన్

పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులు, చిన్నారులకు విస్తతంగా తెలియజేయాలని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా టూరిజం కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన మోటార్ బైక్ ర్యాలీని నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కమిషనర్ భాగ్యలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించేలా పర్యాటకరంగం గురించి తెలియజేయాలన్నారు. ఉమ్మడి అనంత జిల్లాలో ఉన్న గుత్తి కోట, లేపాక్షి, పెన్నోబిలం తదితర పర్యాటక ప్రాంతాలను పిల్లలకు చూపించాలన్నారు. తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకుని పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. నగరపాలక సంస్థ మేయర్ వసీం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో టూరిజం అభివద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లేపాక్షికి దేశంలోనే బెస్ట్ టూరిజం అవార్డు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

అనంతపురం కార్పొరేషన్ : మొక్కలను నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించడం సామాజిక బాధ్యత అని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నగరంలోని 29, 38 డివిజన్ల పరిధిలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలని సూచించారు. పరిసరాల పచ్చదనం తో ప్రజల జీవనం ఆరోగ్య కరంగా, ఆనందకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్లా, అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రసన్నలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

శింగనమల : మండల పరిధిలోని చక్రాయపేట గ్రామం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.ఉమా దేవి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్య వంతులుగా ఉండాలనే ఉద్దేశంతో సిఎం జగన్ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రమణమ్మ, రత్నమ్మ, ప్రసన్నరాణి, హరిప్రియ, లక్ష్మీదేవి, నాగేశ్వరమ్మ, హమీద, శ్రీదేవి, ఓబులమ్మ, శ్రీలక్ష్మీ, ప్రశాంతి, మహాలక్ష్మి, శివలక్ష్మి, మహేశ్వరి, సరస్వతి, రాజేశ్వరి, ఆయాలు, పాల్గొన్నారు

అర్హులకే ఉద్యోగోన్నతి కల్పించాలి

బుక్కరాయసముద్రం : అర్హత ఉన్న అంగన్‌వాడీ సిబ్బందికి ఉద్యోగోన్నతి కల్పించాలని సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగభూషణం డిమాండ్ చేశారు. ఆయన బుధవారం బుక్కరాయ సముద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శింగనమల క్లస్టర్ సిడిపిఒ మండలంలో అర్హత లేని వారికి అక్రమ మార్గంలో ఉద్యోగోన్నతి కల్పించేం దుకు చర్యలు తీసుకోవడం తగదన్నారు. అర్హులకు అన్యాయం జరిగితే సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'లో అన్ని పరీక్షలు చేయాలి

గార్లదిన్నె : 'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వేలో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ప్రతి వ్యక్తికి బిపి, షుగర్‌తో పాటు ఆరోగ్యానికి సంబంధించిన అన్ని పరీక్షలు చేయాలని మండల వైద్యాధికారి షమీంతాజ్ సూచించారు. మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను బుధవారం పరిశీలించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్య వివరాలను ఆన్‌లైన్‌లో కరెక్ట్‌గా నమోదు చేయాలని, అనారోగ్యంతో బాధపడేవారు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు మెడికల్ క్యాంపులో చికిత్స పొందేందుకు టోకెన్లు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అరుణ, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుడికి ఆర్థిక సాయం

ఉరవకొండ : పట్టణానికి చెందిన విద్యుత్ ఒప్పంద కార్మికుడు ఎర్రిస్వామి పక్షవాతానికి గురవడంతో కుటుంబ పోషణ భారమైంది. దీంతో మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామానికి చెందిన వైసిపి బిసి విభాగం నాయకులు వాల్మీకి ఉలిగప్ప బుధవారం ఎర్రిస్వామి భార్య సావిత్రమ్మకు సిఐ శేఖర్ ఆధ్వర్యంలో రూ. 10వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ఉరవకొండ మేజర్ పంచాయతీ ఉపసర్పంచి వన్నప్ప పాల్గొన్నారు.

సబ్సిడీ పప్పుశనగ కోసం పేర్లు నమోదు చేసుకోండి

బెళుగుప్ప : సబ్సిడీ పప్పుశనగ కోసం రైతులు సంబంధిత ఆర్‌బికెలలో పేర్లు నమోదు చేసుకోవాలని ఎఒ పృథ్వీసాగర్ సూచించారు. ఆయన మాట్లాడుతూ మండలానికి పప్పుశెనగ విత్తన పంపిణీ కోసం 3,100 క్వింటాళ్లను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకెళ్లాలని తెలిపారు. ఒక క్వింటా పప్పుశనగ విత్తన ధర రూ. 8,100 కాగా 40 శాతం సబ్సిడీపోనూ రైతు వాటాగా రూ. 4860 చెల్లించాలన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

నార్పల : మండల పరిధిలోని కేశే పల్లి పాఠశాలలో బుధవారం కురుగానపల్లి చెన్నకేశవ వృద్ధాశ్రమం నిర్వాహకులు చంద్రశేఖర్‌రెడ్డి, స్రవంతి దంపతులు 600 మంది విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహకంగా వీటిని పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పివికెకె కాలేజీలో క్లీన్ అండ్ గ్రీన్

అనంతపురం : సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు కళాశాల తరఫున తోడ్పాటు ఉంటుందని శ్రీ బాలాజీ విద్యాసంస్థల ఛైర్మన్ డా. పల్లె వెంకటకృష్ణకిషోర్ విద్యార్థులకు సూచించారు. నగర శివారులోని రుద్రంపేట వద్ద ఉన్న పివికెకె ఐటి, పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం సెకండ్ ఇయర్ ఈసీఈ బ్రాంచ్ విద్యార్థులు చేపట్టిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ జిఎన్ఎస్ వైభవ్ ప్రారంభించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలతో సమాజంలో అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.

క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కరువు మండలంగా ప్రకటించాలని వినతి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులతో రైతులు నష్టపోయారని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కరువు మండలంగా ప్రకటించి తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని ఎపి రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి తహశీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా, మండల కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజారాంరెడ్డి ప్రభుత్వం పంట రుణాల మాఫీ, పంట సాగుచేసిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు, సాగు చేయని రైతులకు ఎకరాకు రూ. 30 వేలు, హెచ్ఎల్‌సి కెనాల్ పనులను వేగవంతం చేసి పంట పొలాలకు సాగునీరు, వ్యవసాయ కార్మికులకు జీవనోపాధి, ప్రతి కుటుంబానికి రూ. 25 వేలు, ఉపాధి పని దినాల పెంపు, పెండింగ్ బిల్లులు, కౌలు రైతులకు కౌలు రద్దు చేసి నష్టపరిహారం, వ్యవసాయానికి 9 గంటల విద్యుత్, స్మార్ట్ మీటర్ల నిర్ణయం ఉపసంహరణ, రబీ సీజన్లో 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబానికి రూ. 10 లక్షల నష్టపరిహారం, తెల్ల రేషన్ కార్డుదారులకు 14 రకాల నిత్యావసర సరుకులు, భూ పంపిణీ కింద ఒక్కో కుటుంబానికి మూడెకరాల భూమి ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి రమేష్, తెలుగు యువత నాయకులు యుగంధర్, రైతులు నారాయణరెడ్డి, జయశేఖర్‌రెడ్డి, రాజానాయుడు, చిన్నపడమల, ఎర్రగుంటపల్లి, పెద్దపడమల, రావివెంకటంపల్లి, బొందలదిన్నె, తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

తహశీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందజేస్తున్న సంఘాల నాయకులు

చలో అసెంబ్లీకి తరలిరండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

ప్రజాశక్తి-గుంతకల్లు

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30వ తేదీ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి విద్యార్థి లోకం తరలిరావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవా రం పట్టణంలోని జూనియర్ కళాశాలలో చలో అసెంబ్లీ ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. పమేష్ మాట్లా డుతూ సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. భవనాలు పాతబడి పై కప్పు పెంకులు ఊడి పడి విద్యార్థులు గాయాలు పాలవుతున్నారన్నారు. మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలల్లో నేటికీ పాఠ్యపుస్తకాలు అందించలేదన్నారు. డిగ్రీలో సెమిస్టర్ విధానం తెచ్చి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్, అధ్యక్షుడు చెర్రీ, ఉపాధ్యక్షుడు బాలాజీ, నాయకులు హేమంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గ్రామాభివృద్ధికి తోడ్పడండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

ప్రజలు కలిసికట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. ఎమ్మెల్యే బుధవారం ఆర్డిఒ మధుసూదన్, డిఎస్పి గంగయ్యతో కలిసి మండల పరిధిలోని పసులూరు గ్రామంలో పర్యటించారు. ఇటీవల వినాయక నిమజ్జనం శోభాయాత్రలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో వారు ఇరు వర్గాలతో మాట్లాడి పరిష్కారం దిశగా కృషి చేశారు. దళితులు, అగ్రవర్ణాలు అనే భేదం లేకుండా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని, అప్పుడే గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొని గ్రామాభివృద్ధి జరుగుతుందని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామస్తులు సహకరించాలని, లేదు కాదు అంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపిడిఒ రామకృష్ణ, తహశీల్దార్ లక్ష్మీనాయక్, సిఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ ఖాజాహుస్సేన్, తదితరులు ఉన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న డిఎస్పి గంగయ్య, ఎమ్మెల్యే పెద్దారెడ్డి

నీలకంఠేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-ఉరవకొండ

కుర్ని కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నీలకంఠేశ్వర స్వామి ఆలయం, కుల సంక్షే మ భవనం నిర్మాణానికి కుల గురువు నీలకంఠస్వామి, మాజీ ఎంపి బుట్టా రేణుక, వైసిపి జోనల్ ఛైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ సిఎం జగన్ చేనేతల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. నియోజకవర్గంలో చేనేతల అభివృద్ధికి విశ్వేశ్వరరెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నా రు. యువనేత ప్రణయ్‌రెడ్డి ఆలయానికి రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. కుర్ని కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రణయ్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి గణప కోదండ రాం, ఎంబిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేశులు, ఎంపిపి చంద్రమ్మ, జడ్పిటిసి పార్వతమ్మ, నరసింహు లు, సర్పంచి లలిత, ఉపసర్పంచి వన్నప్ప, మండల అధ్యక్షులు ఎర్రిస్వామి, సమన్వయకర్త ఓబన్న పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న రేణుక, ప్రణయ్‌రెడ్డి

గుత్తి కోటను పర్యాటక కేంద్రం చేయాలి

ప్రజాశక్తి-గుత్తి

చారిత్రాత్మక గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా చేసేలా చర్యలు తీసుకోవాలని గుత్తి కోట పరిరక్షణ కమిటీ వ్యవస్థాపకులు ఇస్మాయి ల్ కోరారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా గుత్తి కోటలో ఎలాంటి కార్యక్రమాలు చేయకపో వడంపై బుధవారం కమిటీ ఆధ్వర్యంలో గుత్తి కోట ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇస్మాయిల్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు తెలిపేలా గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా చేయాలన్నారు. కోటపై సందర్శకులకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కమిటీ కళాకారుడు రాందాస్, సభ్యులు 108 శీన, నిజాం గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా చేసేలా చర్యలు తీసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సభ్యులు ప్రసాద్, మనీష్, వరిగడ్డి, షేక్షావలి, మాజీ సైనికోద్యోగి శ్రీకృష్ణ, సిపిఐ నాయకుడు మాబు, సిపిఎం మహిళా సంఘం నాయకురాలు మహముద, స్వచ్ఛంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై 29న మహాధర్నా

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

దళితుల సమస్యలపై ఈ నెల 29వ తేదీ జరిగే విజయవాడలో మహాధర్నా చేపడుతున్నట్లు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఒ.నల్లప్ప, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎ.నాగలింగమయ్య తెలిపారు. మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం బుక్కరాయ సముద్రంలో వారు గోడపత్రికను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ నేటికీ దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, మానభంగాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఆధిపత్య కులాలు, పాలక పార్టీలు దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వం చట్ట సవరణ చేసి దళితుల భూములను లాక్కునే ప్రయ త్నం చేస్తుందన్నారు. దళితులు చనిపోతే శవాన్ని పూడ్చడానికి స్థలం లేకపోవడం విచారకరమన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఆర్.కుల్లాయప్ప, సంజీవరెడ్డి, సిఐటియు నాగేంద్ర, నెట్టికంటయ్య, ఎంఆర్‌పిఎస్ వెంకటాపురం చంద్ర, మారెన్న, చెన్నప్ప, చిన్న గంగయ్య, ఎర్రన్న పాల్గొన్నారు.

శింగనమల : దళితుల సమస్యలపై ఈ నెల 29వ తేదీ వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, మండల కార్యదర్శి సుంకన్న, అధ్యక్షులు రామాంజనేయులు, కెవిపిఎస్ మండల కార్యదర్శి పెద్దన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు శింగనమలలో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో మునెప్ప, రమేష్, మంటిచెంగల్ పెద్దన్న, వెంకటేష్, దైవాదినం, మల్లికార్జున, బాలు, పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న సంఘాల నాయకులు

విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

పేద, మధ్య తరగతి ప్రజలపై పెంచిన విద్యుత్తు ఛార్జీల భారాన్ని ప్రభుత్వం తగ్గించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఆలూరు రోడ్డులో ఉన్న విద్యుత్ శాఖ ఎడిఇ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల మీద అనేక భారాలు మోపుతూ విద్యుత్ శాఖను ప్రైవేటీకరణ చేయడం వల్ల వైసిపి ప్రభుత్వం కేంద్రం కనుసన్నల్లో ప్రజల మీద మరింత భారం మోపుతోందన్నారు. విద్యుత్ శాఖను ప్రయివేటీకరణ చేయరాదని, రైతుల పొలాల్లో మోటార్లకు మీటర్లు పెట్టరాదని, సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీలు వెంటనే రద్దు చేయాలి, స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరిం చుకోవాలని లేనిచో సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, పట్టణ కార్యవర్గ సభ్యులు మారుతి ప్రసాద్, సాకే నాగరాజు, పట్టణ కమిటీ సభ్యు లు తిమ్మప్ప, ఓబులేసు, అబ్దుల్లా, వెంకీ, షాషా, ప్రతాప్, సూరి, మస్తాన్, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడిఇ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

సస్యరక్షణ పద్ధతులు పాటించండి

ప్రజాశక్తి-గార్లదిన్నె

ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటల్లో పురుగులు, తెగుళ్ల సోకకుండా సస్యరక్షణ పద్ధతులు పాటించా లని అనంతపురం ఎడిఎ రవి రైతులకు సూచించారు. మండల పరిధిలోని కణంపల్లి గ్రామంలో చేపడుతున్న పంట నమోదును బుధవారం ఎడిఎ ఎఇ సోమశేఖర్‌తో కలిసి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పంట పరిస్థితిని బట్టి రైతులు పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు. పంట సాగు చేసి ఇకెవైసి పూర్తి చేసుకోని రైతులు వెంటనే ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఇప్పటివరకూ క్రాప్ బుకింగ్ 90 శాతం పూర్తయిందని మిగిలిన రైతులు రెండు రోజుల్లోపు పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదుకు సంభందించి రైతులు ఆర్‌బికెలో సంప్రదించి పట్టాదారు పాసు పుస్తకం, 1బి, ఆధార్ కార్డు, ఇకెవైసి(వేలిముద్ర) వేయాలని. కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఎడిఎ రవి, ఎఒ సోమశేఖర్

సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ఉరవకొండ : అన్నిరంగాల్లో అత్యంత వెనుకబడిన బేడ, బుడగ జంగాల కులాలను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయమని ఆ సంఘం మండల అధ్యక్షులు మహేంద్ర తెలిపారు. సిఎం జగన్ చిత్రపటానికి బేడ, బుడగ జంగాల నేతలు పాలాభిషేకం చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. మహేంద్ర మాట్లాడుతూ బేడ, బుడగ జంగం సామాజిక వర్గం ప్రజలకు కులధ్రువీ కరణ పత్రాలు పిల్లలు చదువులు, సంక్షేమానికి దూరమవుతున్నారన్నారు. ఇలాంటి స్థితిలో ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగయ్య, మారన్న, కుళ్లాయప్ప, అంజి, గోపాల్, సుధాకర్, బాబయ్య, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత కోసమే 'మేరా మట్టి మేరా దేశ్'

గుత్తి : దేశ సమగ్రత, సమైక్యత కోసమే మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుత్తి కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుభాన్ పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని కోట ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. దేశ నాయకుల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థు లతో కలిసి పాఠశాల నుంచి ర్యాలీగా వెళ్లి వివిధ ప్రదేశాల్లో మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేసాయి నాగరాజు, శామ్యూల్, ప్రతాప్, లింగన్న, జలజ సరిత, రఘువీరా, మల్లికార్జున, ఆవుల శ్రీనివాసులు, ఆనంద్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సుధారాణి, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిపిఎస్ బిల్లును ఉపసంహరించాలి

అనంతపురం కలెక్టరేట్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగించే జిపిఎస్ బిల్లును ఉప సంహరించి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.సూర్యుడు, ఎన్.రమణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిపిఎస్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు జిపిఎస్ చట్టం చేసిన నేపథ్యంలో ఆ రోజును బ్లాక్ డేగా భావిస్తున్నట్లు తెలిపారు. పాత పెన్షన్ విధానం అమలు చేసేంత వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖర్, రాష్ట్ర నాయకుడు ఎస్.రామాంజనేయులు, సిపిఎస్ ఉద్యోగుల జిల్లా కన్వీనర్ రవి, నాయకులు రాజశేఖర్, వాణి, కిశోర్, ఫణి భూషణ, కష్ణ మోహన్, సురేష్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

టిడిపి ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

అనంతపురం కలెక్టరేట్ : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ బుధవారం టిడిపి ఆధ్వర్యంలో నగరంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక రుద్రంపేట బైపాస్ నుంచి తెలుగుతల్లి కూడలి, సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఇందులో జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైలులో బంధించారని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, సైకో పోవాలి, సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. కాగడాల ప్రదర్శనకు పోలీసులు అనుమతించలేదు. అయినా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కాలవ శ్రీనివాసులు, బికె పార్థసారథి, పల్లె రఘునాథ్‌రెడ్డి, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : విచ్చలవిడిగా ప్రజాధనం దోచుకున్న వైసిపి అధినేత జగన్ పదేళ్లుగా బెయిలుపై తిరుగుతున్నారని, ఏతప్పూ చేయని చంద్రబాబు అన్యాయంగా జైలులో మగ్గుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద బుధవారం కురుబ సామాజిక వర్గం తరపున రిలే నిరాహార దీక్ష రేపట్టారు. తొలుత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పార్టీ కార్యాలయం నుంచి లక్ష్మీ బజార్ వరకూ కురుబలు సంప్రదాయ కళాకారుల నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం దీక్షా శిబిరంలో కాలవ మాట్లాడారు. ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుపై తప్పుడు కేసులు ఎలా నమోదు చేస్తారని సిఐడిని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో అసలు దొంగ అయిన జగన్ కటకటాల పాలవుతాడు, నిజాయితీపరుడు చంద్రబాబు ప్రజల మధ్యకు వచ్చి పాలనా పగ్గాలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. దీక్షలో సర్పంచులు విజయలక్ష్మి, రుద్రముని, రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్లు గిరిమల్లప్ప, హనుమంతు, కురుబల కుల గురువు వడియార్ మృత్యుంజయ్య, కౌన్సిలర్ ప్రశాంతి, మహబూబ్ బాషా, మల్లికార్జున, నీలప్ప, దేవేంద్రప్ప, కొండారెడ్డి, హనుమంతరెడ్డి, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మరో ఆరు నెలల్లో వైసిపిని, జగన్‌ను ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారనిటిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఆలం అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారు మాట్లాడుతూ మాకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంది. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. దీక్షలో పుట్లూరు మండల కన్వీనర్ బాలరంగయ్య, పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, బ్రహ్మయ్య, మల్లికార్జున, నాయకులు కేశన్న, నరేష్, రాఘవ నాయుడు, చంద్రబాబు, బోర్ నాగార్జున, పిఎల్ లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయ ప్ప, ధనుంజయ, బొగ్గు నారాయణస్వామి, రాజన్న, నాగభూషణ, వెంకటనారాయణమ్మ, సాంబ శివారెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, గంగాధర్‌నాయుడు, సోమశేఖర్, భక్తవత్సల్, సత్తయ్య, రవి, శివారెడ్డి, హనుమంతరెడ్డి, వేణు, సత్తి, గుత్తానాయుడు, నాగరాజు, వెంకటేశు, రామకృష్ణ, ప్రసాద్, నరేంద్ర, ఆనంద్, నాగేంద్ర, శ్రీరాములు, హరీష్, గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడమే చంద్రబాబు చేసిన తప్పా అని పరిటాల సునీత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆత్మకూరులో చేపట్టిన 'బాబుతోనే నేను' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి టిడిపి ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. సునీత మాట్లాడుతూ అవినీతి కేసుల్లో నిండా మునిగిన సిఎం జగన్ ఆ మరకలను చంద్రబాబుకు అంటించాలన్న ఉద్దేశంతో కేసుల్లో ఇరికించారన్నారు. పోలీసులు వైసిపి ఆదేశాలతో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రమంతా నిరసనలు తెలియజేస్తుంటే పోలీసులు అక్రమ అరెస్టులతో అడ్డుకుంటున్నారని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తుందని, ఇప్పుడు విర్రవీగుతున్న నాయకులకు తగిన బుద్ధి చెబుతామన్నారు.

రాయదుర్గంలో దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

కళ్యాణదుర్గం : చంద్రబాబు అరెస్టు పెద్ద కుట్ర అని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్థానిక ఆర్డీటీ ఆసుపత్రి ఎదుట సంతకాల సేకరణ చేపట్టారు. ఉన్నం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మోరేపల్లి మల్లికార్జున, ఉన్నం మారుతి, రామ్మోహన్‌చౌదరి, పాపంపల్లి రామాంజనేయులు, కొత్తపల్లి గోవిందు, గడ్డం రామాంజి, రామన్న, వైపి.రమేష్, శ్రీనివాసరెడ్డి, గొల్ల వెంకటేశులు, గోపాల్, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో నియోజక వర్గానికి చెందిన ఆ పార్టీ చేనేత సంఘం విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సిఎం జగన్‌కు, ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ చేనేత సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరులో పట్టపగలే చోరీ

ప్రజాశక్తి-పుట్లూరు

పుట్లూరులో బుధవారం పట్టపగలే చోరీ జరిగింది. బాధితుడు చంద్రశేఖర్ రెడ్డి వివరాల మేరకు.. పులివెందులలో ఫంక్షన్ ఉండగా భార్యాభర్తలు ఉదయం 8 గంటలకు ఇంటికి తాళం వేసి బయల్దేరి వెళ్లిపోయారు. వాళ్ల అమ్మ ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండడం, ఇంట్లో ఎవరూ లేకపోవడంతో కుమారుడికి ఫోన్ చేసి సమాచారం తెలిపింది. దీంతో వారు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో బీరువా లను పగలగొట్టి 16 తులాల బంగారం ఆభరణా లు, రూ. 40 వేల నగదు, మరికొన్ని వస్తువులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. విషయం తెలిసిన వెంటనే డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ అధికారులు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటశివారెడ్డి, ఎస్ఐ దిలీప్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలిం చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన పరిటాల సునీత

ఆత్మకూరులో టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరులో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని బుధవారం మాజీ మంత్రి పరిటాల సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఇకపై పార్టీ కార్యాలయం వేదిక నుంచి అన్ని కార్యక్రమాలు జరగాలని స్థానిక నాయకులు, కార్యకర్తలకు సునీత సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.23/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri Shek Fayaz Ahamad
2) Sri Erukala Devanjaneyulu
.... **Respondents**
Notice to R1
Sri Shek Fayaz Ahmad, S/o Shek Esmail, Aged 50 years, Muslim, Snacks Business, R/o D.No.4-487, Papampeta, Vidyaranya Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో ఒకటవ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 1-11-2023 తేదీ ఉదయం 10.30 గంllలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి. సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.28/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri Tumati Veera Raghavendra Rao
2) Sri Jetty Raghunath
.... **Respondents**
Notice to R1, R2
1. Sri Tumati Veera Raghavendra Rao, S/o Tumati Kesavulu, aged 42 years, Hindu, Business, R/o D.No.7-163-H, Prakash Road, ANANTAPURAMU - 515 001. (#8-360-E, Court Road, Ananthapuramu.)
2. Sri Jetty Raghunath, S/o. Jetty Hanumappa, aged 32years, Hindu, R/o D.No.1-558-30-34, Ameen Nagar, Kadiri Ananthapuramu Dist. - 515 591. (#8-360-8, Court Road, Ananthapuramu.)
పై నెంబరు కేసులో ఒకటవ మరియు రెండవ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం 1-11-2023 తేదీ ఉదయం 10.30 గంllలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి. సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.24/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Smt. Mandugundu Renukadevi
2) Sri Boyani Nagamuni Kumar
.... **Respondents**
Notice to R1, R2
1. Smt. Mandugundu Renukadevi, W/o. Mandugundu Kamalakar, aged 44years, Hindu, Fancy Store Business, R/o D.No.19-274, Rani Nagar, Ananthapuramu.
2. Sri Boyani Nagamuni Kumar, S/o. B.Vemanna, aged 42 years, Hindu, R/o D.No.1-14-E, Sai Nagar, Mudigubba, Ananthapuramu.(#28-1-560, Buddappa Nagar, Ananthapuramu.)
పై నెంబరు కేసులో ఒకటవ మరియు రెండవ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం 1-11-2023 తేదీ ఉదయం 10.30 గంllలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి. సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.30/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri Thonduru Khajaminoddin
2) Sri T. Dada Khalandhar
.... **Respondents**
Notice to R1, R2
1. Sri Thonduru Khajaminoddin, S/o. T.Abdul Kalam Azad, aged 40 years, Muslim, Saree Business, R/o D.No.3-185, Near Shivalayam Street, Tapovanam, Ananthapuramu-515 001.)
2. Sri T.Dada Khalandhar, S/o T.Khaseem, aged 29years, Muslim, Ro D.N.6-142-2, Azad Nagar, Ananthapuramu - 515 001.
పై నెంబరు కేసులో ఒకటవ మరియు రెండవ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం 1-11-2023 తేదీ ఉదయం 10.30 గంllలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి. సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596